
S.Ch.V.P.M.R.Govt Degree College
Ganapavaram Eluru District, A.P. 534198 &
DRG Govt. Degree College
Tadepalligudem West Godavari Dt,AP PIN-534166

# తొలకరి




## College E-magazine

## NOVEMBER-2023

# Cheif Editors

## Dr.P.Nirmala Kumari

## Dr.Ch.Venkateswara Rao

# Editors

## Dr.G.Venkata Ramana

## Dr.S.Goplaiah

# Sub Editors

**Peethala Satya**
**Alekhya**
**Sumathi**
**Angel**
**Kirla Pallavi**
**Dayamani**
**Jyothi**
**Maheswari**
**Renuka**
**Hemalatha**
**Vijaya Jyothi**
**KanaKanjali**
**Jyotshnasri**
**Siri**
**Harika**

# ముందు మాట

సాహిత్యం ఎలా పని చేస్తుందో వెంటనే తెలియదు .మెల్లగా దాని ఫలితం పొందుతూ ఉంటుంది. మనసులో నాటుకున్న సాహిత్యం భూమిలో నాటిన విత్తనం మాదిరి రెండు ఆకులు వేసి మహా వృక్షంలా విస్తరిస్తుంది. వెయ్యేళ్ళ తెలుగు సాహిత్యం అనేక మందిలో చైతన్యాన్ని, ఆశావహ దృక్పథాన్ని , సృజనాత్మక ఆలోచనలను కలిగిస్తూనే ఉంది.

"కదిలేది కదిలించేది
మారేది మార్పించేది
పాడేది పాడించేది
పెను నిద్దర వదిలించేది
మునుముందుకు సాగించేది
పరిపూర్ణపు బ్రదుకిచ్చేది" అనే కవిత్వం గురించి శ్రీశ్రీ ఎందుకన్నాడో మనకు తెలుసు. అలాంటి కదలికల కోసం యువతని ముందుకు తీసుకెళ్లడం కోసం తొలకరి ఎప్పటికప్పుడు తన ప్రయత్నం తాను చేస్తూనే ఉంది.

కాళ్లు తడవకుండా సముద్రాన్ని దాటినవాడైనా
కళ్ళు తడవకుండా జీవితం దాటలేడు
ఇట్లాంటి వాక్యాలు సాహిత్యానికున్న శక్తిని తెలియజేస్తాయి.

మానవ జీవితాన్ని కరోనాకాలం ఏ విధంగా భయపెట్టిందో , మనిషి తన లోపలికి తాను చూసుకునే అవకాశాన్నిచ్చిందో మనకు తెలుసు. అలాంటి కరోనా కాలపు కర్కశ జీవితాన్ని చిత్రీకరించిన పాటలు గురించి ఇందులో వ్యాసం ఉంది. తన అమ్మ గొప్పతనం గురించి ఓ యువతి రాసుకున్న హృదయం ఉంది. వస్తు సేవల పన్ను గురించి తన అవగాహన ఏంటో ఒక అమ్మాయి రాసింది. ఆవాల శారద కవిత్వం గురించి ఒక రచయిత రాశాడు. యువకుడు తన కళాశాల ప్రారంభం గురించి రాసిన కవిత ఉంది. ఇట్లాంటివి చదివాక మనం ఎంతో కొంత కదులుతామని నమ్మకంతో ఈ మాసం మీ ముందుకు వస్తున్నాం.

– సంపాదకులు

# విషయ సూచిక

Cover Page 1

Editorial Board 2

Foreword 3

Index 4

Chandrasekhar Venkata Raman Birthday 5

Y.HARIKA, III B.SC MPCS

**భారతదేశ తొలి విద్యాశాఖా మంత్రి ఆజాద్ 6**

K.HEMALATHA III BA ( HESW)

**పాటక్షైరోనా మహమ్మారి ప్రభావం** 9

డా.జి.వెంకట రమణ,తెలుగు ఉపన్యాసకులు S.Ch.V.P.M.R ప్రభుత్వ

డిగ్రీ కళాశాల, గణపవరం పశ్చిమ గోదావరి జిల్లా,ఆంధ్ర ప్రదేశ్ 534198

**మా అమ్మ కోసం** -K DURGA II B.COM 13

వర్ణాల పూలవాన ఆమె కవిత్వం– 16

డాక్టర్ సుంకర గోపాల్GDC TADEPALLIGUDEM

*GST* వస్తు, సేవలపన్ను (గూడ్స్అండ్సర్వీసెస్టాక్స్) 20

D.L.MadhuLathaII Bcom(voc)

జియో A.ప్రశాంతి III Bcom (CA) 23

ఆన్లైన్ షాపింగ్: లాభాలు.. నష్టాలు k.Durga sirishaB.com(voc)Roll no: 25

క్రెడిట్ కార్డ్ -Ch. Sharonu keerthana 2nd Bcom (voc) 27

పుస్తకం పేరు : నా జీవన గమనం. రచయిత: ఏపీజే అబ్దుల్ కలాం.– అమూల్య. పి 28

# Chandrasekhara Venkata Raman Birthday

Y.HARIKA, III B.SC MPCS

C.V. Raman is a great Indian Physicist who discovered a lot of theories, especially the Raman Effect, which won the Nobel Prize. Chandrasekhara Venkata Raman's Birthday is annually observed on 7th November. He was born on 7th November 1888 in Tiruchirapalli. C.V. Raman has made remarkable achievements in the field of scattering. C.V. Raman discovered the Raman Effect on 28th February 1928. Later for the remarkable discovery in the field of Science, 28th February is celebrated as National Science Day annually.

Chandrasekhara Venkata Raman Birthday is observed on the 7th of November 2023.C.V. Raman was born on 7th November 1888, in Tiruchirappalli. His father's name was Chandrasekhara Ramanathan Iyer who was a professor of Physics and Mathematics who worked in Visakhapatnam. C.V. Raman was brilliant in early school life. He joined the Presidency College and received his graduate degree in 1904. He has done his Master's in Physics from the same college. He got an opportunity to join the University of Calcutta in 1917, as the first Professor of Physics. After 15 years at Calcutta, he became the Professor at the Indian Institute of Science at Bangalore from 1933-1948, and since 1948, he has become the Director of the Raman Institute of Research at Bangalore which was established and endowed by C.V. Raman only. He Died in November 1970.

Chandrasekhara Venkata Raman Birthday 2023 Theme is not yet published. Once the Chandrasekhara Venkata Raman Birthday 2023 theme is published it will be updated on the C.V. Raman Birthday 2023 theme page.

Let us see about C.V. Raman Birthday 2023 Significance.

- He became the first Indian Physicist to win the Nobel Prize for discovering the Raman Effect. He was the first Indian to do so.
- He discovered the Raman Effect on 28th February 1928.
- C.V. Raman was awarded the Nobel Prize in 1930.
- The Raman effect is the inelastic scattering of photons by matter, meaning that there is both an exchange of energy and a change in the light's direction.
- C.V. Raman is remembered as a great Physicist, Scientist, and Researcher. He has made a remarkable achievement in the field of Science.
- 28th February is celebrated as National Science Day.
- His birth Anniversary is celebrated every year across the globe for his remarkable Achievements.
- Students are taught about C.V. Raman and his discoveries in Schools and Science programs are conducted on his birth Anniversary.

# భారతదేశ తొలి విద్యాశాఖా మంత్రి ఆజాద్

K.HEMALATHA III BA ( HESW)

**మౌలానా అబుల్ కలాం ఆజాద్** (1888 నవంబరు 11 – 1958 ఫిబ్రవరి 22) స్వాతంత్ర్య సమర యోధుడు, భారత ప్రభుత్వ తొలి విద్యాశాఖామంత్రి, **మౌలానా అబుల్ కలాం ఆజాద్**. అతను అసలుపేరు "మొహియుద్దీన్ అహ్మద్", 'అబుల్ కలాం' అనేది బిరుదు, 'ఆజాద్' కలంపేరు. ఆలియా బేగమ్, ఖైరుద్దీన్ అహమ్మద్ లకు 1888 నవంబరు 11 న మక్కాలో జన్మించాడు. మౌలానా అబుల్ కలాం ఆజాద్ భారత స్వాతంత్ర్య సమర ముఖ్య నాయకులలో ఒకడు. అతను ప్రఖ్యాత పండితుడు, కవి. మౌలానా అబుల్ కలాం ఆజాద్ అరబిక్, ఇంగ్లీష్, ఉర్దూ, హిందీ, పెర్షియన్, బెంగాలీ మొదలగు అనేక భాషలలో ప్రావిణ్యుడు. భారత ప్రభుత్వంలో 11 సంవత్సరాలపాటు విద్యాశాఖామంత్రిగా పనిచేసాడు.


- 1బాల్యం, విద్య
- 2యువకుడుగా జీవితగమనం
- 3రాజకీయ జీవితం
- 4జాతీయ కాంగ్రెసులో చేరిక
- 5జైలు జీవితం
- 6మరణం
- 7గౌరవాలు, బిరుదులు
- 8సాహిత్యం


అబుల్ కలాం ఆజాద్ మక్కానగరంలో 1888 నవంబరు 11 న జన్మించాడు. అతని వంశస్థులు బాబర్ రోజుల్లో హేరాత్ (ఆఫ్ఘనిస్తాన్లో ఒక నగరం) కు చెందిన వారు. ఆజాద్ ముస్లిం పండితులు, లేదా మౌలానాల వంశం నుండి వచ్చాడు. అతని తల్లి ఒక అరబ్, షేక్ మహ్మద్ జహీర్ వత్రి, అతని తండ్రి మౌలానా ఖైరుద్దీన్ ఆఫ్ఘన్ మూలాల ఉన్న ఒక బెంగాలీ ముస్లిం. ఖైరుద్దీన్ సిపాయి తిరుగుబాటు సమయంలో భారతదేశం నుండి మక్కా వెళ్లి అక్కడే స్థిరపడ్డారు. 1890 లో అయన తన కుటుంబంతో కలకత్తా వెళ్లాడు. ఆజాద్ సంప్రదాయ ఇస్లామిక్ విద్య అభ్యసించాడు. అతని విద్య ఇంట్లోనే సాగింది. మొదట తండ్రి, పిదప ఉపాధ్యాయులు ఇంట్లోనే బోధించారు. ఆజాద్ మొదట ★అరబిక్, పెర్షియన్ నేర్చుకున్నాడు. తరువాత ★తత్వశాస్త్రం, రేఖాగణితం, గణితం, బీజగణితం అభ్యసించాడు. స్వీయ అధ్యయనం ద్వారా ఇంగ్లీష్, ప్రపంచ చరిత్ర, రాజకీయాలు నేర్చుకున్నాడు.ఆజాద్ మౌలానా అగుటకు కావలసిన మత శిక్షణ పొందాడు.అతను దివ్య ఖురాన్ పై భాష్యం వ్రాసాడు..

అతను జమాలుద్దిన్ ఆఫ్ఘానీ పాన్-ఇస్లామిక్ సిద్ధాంతాలలో, అలిగర్ సర్ సయ్యద్ అహ్మద్ ఖాన్ ఆలోచనలో ఆసక్తి చూపేవాడు. పాన్-ఇస్లామిక్ భావాలతో అతను ఆఫ్ఘనిస్తాన్, ఇరాక్, ఈజిప్ట్, సిరియా, టర్కీ సందర్శించాడు.ఇరాక్ లో అతను ఇరాన్ రాజ్యాంగ ప్రభుత్వ స్థాపనకు పోరాటం సల్పుతున్న నిర్వాసిత విప్లవ కారులను కలుసుకున్నాడు. ఈజిప్ట్ లో అతను షేక్ ముహమ్మద్ అబ్దుహ్, సయీద్ పాషా వంటి అరబ్ ప్రపంచంలోని ఇతర విప్లవకారులను కలుసుకున్నారు. అతను కాన్స్టాంటినోపుల్లో యంగ్ టర్క్స్ భావాలతో పరిచయం పెంచుకున్నాడు. ఈ పరిచయాలు అన్ని అతనిని ఒక జాతీయవాద విప్లవవాదిగా రూపాంతరం చెందించాయి.

విదేశాల నుంచి తిరిగొచ్చిన అనంతరం ఆజాద్, బెంగాల్ కు చెందిన అరవింద ఘోష్, శ్రీ శ్యాం సుందర్ చక్రవర్తి వంటి ప్రముఖ విప్లవకారులను కలుసుకున్నారు, బ్రిటిష్ పాలనకు వ్యతిరేకంగా తిరుగుబాటు ఉద్యమాన్ని చేపట్టారు. విప్లవాత్మక చర్యలు బెంగాల్, బీహార్ లకు పరిమితం అగుట ఆజాద్ కు తెలిసి రెండు సంవత్సరాల లోపల, మౌలానా అబుల్ కలాం ఆజాద్ ఉత్తర భారతదేశం, బాంబే లాంటి ప్రాంతాలలో రహస్య విప్లవ కేంద్రాలు ఏర్పాటుచేసారు. ఆసమయంలో విప్లవ వాదులు ముస్లింల విప్లవ వ్యతిరేకులుగా భావించసాగారు ఎందుకంటే బ్రిటిష్ ప్రభుత్వం భారతదేశ స్వాతంత్ర్య పోరాటానికి వ్యతిరేకంగా ముస్లిం కమ్యూనిటీని ఉపయోగిస్తుందని భావించాడు. మౌలానా అబుల్ కలాం ఆజాద్ తన సహచరులను ముస్లింల పట్ల వారి పగను పోగొట్టటానికి ప్రయత్నించాడు



సిమ్లా కాన్ఫరెన్స్ )1946) లో, మౌలానా, బాబూ రాజేంద్రప్రసాద్, జిన్నా , రాజగోపాలాచారి.

1912 లో మౌలానా అబుల్ కలాం ఆజాద్ ఉర్దూలో ‘ అల్ హిలాల్’ వార పత్రిక ముస్లింల మధ్య విప్లవాత్మక భావాలను పెంచడానికి ప్రారంభించారు. అల్ హిలాల్ మోర్లే-మింటో సంస్కరణల ఫలితంగా రెండు వర్గాల మధ్య చెలరేగిన సంఘర్షణల తర్వాత హిందూ మతం-ముస్లిం వర్గాల మధ్య ఐక్యత కుదుర్చటంలో ఒక ముఖ్యమైన పాత్ర

పోషించింది. 'అల్ హిలాల్' అతివాద భావనల ఒక విప్లవాత్మక ధ్వనిగా మారింది. ప్రభుత్వం వేర్పాటువాద భావనల ప్రచారకునిగా "అల్– హిలాల్"ను భావిస్తింది. ప్రభుత్వం దానిని 1914 లో నిషేధించింది.

ఆజాద్ భారతీయ జాతీయ వాదం, హిందూ –ముస్లిం ఐక్యత ఆధారంగా విప్లవాత్మక ఆలోచనలతో మరో పత్రికను "అల్ బలఘ్" ప్రారంభించారు.1916 లో ప్రభుత్వం ఈ పత్రికను కూడా నిషేధించారు, రాంచిలో ఆజాద్ ను నిర్భందించారు. ఆతరువాత మొదటి ప్రపంచ యుద్ధం 1920 తర్వాత విడుదల చేసారు. విడుదల తరువాత ఆజాద్ ఖిలాఫత్ ఉద్యమం ద్వారా ముస్లిం కమ్యూనిటీలో బ్రిటిష్ వ్యతిరేక భావాలు పెంచారు. ఖలీఫా ఉద్యమం ప్రధాన లక్ష్యం ఖలీఫాను తిరిగి టర్కీ రాజుగా ప్రకటించడం.

మౌలానా అబుల్ కలాం ఆజాద్ గాంధీజీ ప్రారంభించిన "సహాయ నిరాకరణ" ఉద్యమం ను సమర్థించి 1920 లో భారత జాతీయ కాంగ్రెస్ లో చేరాడు.ఇతడు ఢిల్లీ కాంగ్రెస్ ప్రత్యేక సెషన్ అధ్యక్షుడు గా (1923) ఎన్నికయ్యాడు.మౌలానా అబుల్ కలాం ఆజాద్ 1940 (రాంగడ్) లో కాంగ్రెస్ అధ్యక్షునిగా ఎన్నికయ్యాడు , 1946 వరకు ఆ పదవిలో ఉన్నాడు.అతను విభజనకు వ్యతిరేకి. విభజన అతని కలలను నాశనం చేసింది. హిందువులు , ముస్లింలు కలసి సహజీవనం చేస్తున్న ఒక ఏకీకృత దేశం బద్దలు అగుట అతని కలను నాశనం చేసి అతనిని విపరీతంగా బాధించింది.

ఆజాద్ గాంధీజీ ★ఉప్పు సత్యాగ్రహంలో పాల్గొని 1930 లో అరెస్టు అయ్యాడు. అతనిని ఒక సంవత్సరంన్నర పాటు మీరట్ జైల్లో ఉంచారు.ఖిలాఫత్ ఉద్యమం, సహాయ నిరాకరణోద్యమం, ఉప్పు సత్యాగ్రహం, క్విట్ ఇండియా ఉద్యమాల్లో పాల్గొని 10 సంవత్సరాలపాటు జైలుశిక్ష అనుభవించాడు.

1958 ఫిబ్రవరి 22 న మౌలానా అబుల్ కలామ్ ఆజాద్ మరణించాడు.

గౌరవాలు, బిరుదులు

**గాంధీజీ ఇతడిని భారత ప్లాటోఅని, గాంధీ , నెహ్రూ ఇతడిని మౌలానా, మీర్–ఎ–కారవాన్ అని పిలిచేవాడు.**
**భారత ప్రభుత్వం మరణానంతరం (1888–1958) 1992లో అతనికి భారతరత్న ఇచ్చి గౌరవించింది.**
**ఇతడి జన్మదినం నవంబరు 11 ను** జాతీయ విద్యా దినోత్సవం **గా జరుపుకుంటారు.**

---

- తర్జుమానుల్ ఖురాన్ )ఖురాన్ అనువాదం)
- "అల్–హిలాల్" , "అల్–బలాగ్" అనే పత్రికలు స్థాపించాడు.
- గుబార్–ఎ–ఖాతిర్
- ఇండియా విన్స్ ఫ్రీడమ్

# పాటపై కరోనా మహమ్మారి ప్రభావం

డా.జి.వెంకట రమణ,తెలుగు ఉపన్యాసకులు
S.Ch.V.P.M.R ప్రభుత్వ డిగ్రీ కళాశాల,గణపవరం
పశ్చిమ గోదావరి జిల్లా,ఆంధ్ర ప్రదేశ్ .534198-
మొబైల్ 9000418264:
మెయిల్ :gvrhcu09@gmail.com

---

పాట మనిషి యొక్క మనసుని ఆహ్లాదపరిచే ,హృదయాన్ని రంజింపజేసే సాధనాల్లో అత్యంత కీలకమైనదని చెప్పవచ్చు.నేడు కరోనా వైరస్ప్రపంచాన్ని గజగజా వణికిస్తోంది.దానిదెబ్బకి భయపడని వాళ్ళెవరూ లేరు.ఇలాంటి భయకంపిత వాతావరణంలో జీవిస్తున్న మనుషులకు కొంత ఊరటనిచ్చే మాటలు,ధైర్యం పోసే పాటలు చాలా అవసరం. కొంతమంది ఔత్సాహిక పాటలరచయితలు,వాగ్గేయకారులు కరోనావైరస్ అంశాన్ని కూడా తమ పాటల కోసం వస్తువుగా తీసుకొని గొప్పపాటలు రాస్తున్నారు.ఇప్పుడు అలాంటివారు రాసి,పాడిన పాటలు యూట్యూబ్లలో వైరల్ గామారుతున్నాయి.ప్రజల నాలుకలపై నాట్యమాడుతున్నాయి.

నివారణతో కరోనాను ఎదుర్కోవచ్చు. ప్రపంచవ్యాప్తంగా పాటిస్తున్న సూత్రమిదే. లాక్ డౌన్ పాటిస్తూ, ఇంటికే పరిమితం కావాలి. తరచుగా చేతులను శుభ్రంగా కడుక్కోవాలి. సామాజిక దూరం పాటించాలి. ఇవి పాటిస్తే కరోనా వైరస్ ను తరిమేయవచ్చు అని ప్రభుత్వం చెబుతోంది. దీనిపై ప్రజల్లో చైతన్యం కలిగించేందుకు పలువురు సినీతారలు సామాజిక మాధ్యమాల ద్వారా ప్రచారం చేస్తున్నారు. కవులు, గాయకులు వీటిపై స్పందించాలని ప్రభుత్వాధినేతలు సైతం సూచిస్తున్నారు. ఇప్పటికే జానపద కళాకారులు చైతన్యం కలిగించే గీతాలను ఆలపిస్తున్నారు. చిత్ర పరిశ్రమకు చెందిన తారలు సైతం దీనిపై పదే పదే విజ్ఞప్తి చేస్తున్నారు. సామాన్యులకు సైతం త్వరగా చేరువకావడం కోసం పలువురు సంగీత దర్శకులు కూడా ముందుకు వచ్చారు. ఇప్పటికే సంగీత దర్శకుడు కోటి ఓ పాటని స్వరపరిచారు. ఇందులో ఆయనతో పాటుగా చిరంజీవి, నాగార్జున, సాయిధరమ్ నటించారు. మరో సంగీత దర్శకుడు కరోనా వైరస్ పై ఓ గీతాన్ని స్వీయ సంగీతంలో ఆలపించారు. ఈ పాటని గీత రచయిత అనంత శ్రీరామ్ రచించారు. ఈ పాట ద్వారా ప్రజల్లో చైతన్యం తెచ్చే ప్రయత్నం చేస్తున్నారు

**గద్దరన్న పాట: తన నోటి మాటనే పాటగా మలిచే ప్రజా యుద్ధ నౌక గద్దరన్న .సమాజంలో ఏమి జరుగుతున్నా చ ాచిన వెంటనే స్పందించి అలవోకగా పాటను అల్లెస్తాడు.అలా కరోనాపై పాట.**

ఓ నా బిడ్డలారా కరోనా యుద్ధముకు కదిలి పోతారా

ఓ నా ముద్దు సఫాయి బిడ్డా కరోనఖతముకు కదిలి పోతావా

ఓ డాక్టరమ్మ ఓ నరుసమ్మ

ఓ దాతలారా

యుద్ధ భూమిలో మీకు సద్దులవుతాము

మలేరియా డయేరియా పెయ్యాలోపుట్టిన రోగం మానసిక రోగం అంటురోగం మొదలగు వాటిపై పాటలు రాశారు. సలి జరమొచ్చిందే అక్క సలిజరమొచ్చిందే. అంటూ సాగుతుందీ పాట .

**ఆదేశ్ రవి పాట :**పొట్ట చేతపట్టుకొని పూట కూటికోసం వలసెల్లిన కూలీలు, తమ కన్నీళ్ళనీ, రక్తాన్ని దారిపొడుగునా తర్పణ చేస్తూ కరోనా కష్టాలవల్ల ,లాక్డౌన్ వల్ల తమ సొంత గూళ్ళకు చేరుకోవాలని వందల వేల మైళ్ళు నడిచి వచ్చిన దృశ్యాల్ని ఆదేశ్ రవన్న పాత కైకట్టిండు . గీ పాటను వింటే ఏడ్వనోడు పాపాత్ముడు. నన్ను కదిలించిన పాట. నన్నే కాదు మా ఆవిడనీ కూడా .ఇది ఎవరిననినా ఏడిపించే పాట.

1.పిల్ల జెల్లా ఇంటికాడ ఎట్ల ఉంద్రో...

నా ముసలి తల్లి ఏమివెట్టి సాదుతుందో

పూట పూట చేసుకొని బతికేటోల్లం...

పూటగడవ ఇంత దూరం ఒచ్చినోల్లం...

దేశమేమో గొప్పదాయె... **మా బతుకులేమో చిన్నవాయే**

మాయదారి రోగమొచ్చి... మా బతుకు మీద మన్నువోసే...,

ఏమి బతుకూ... ఏమి బతుకూ... చెడ్డ బతుకు....చెడ్డ బతుకు... చెడ్డ బతుకు...

2.**పేద రోగం** కంటే పెద్ద రోగముందా...

అయిన వాళ్ళ కంటే పెద్ద అండ ఉందా...

కష్ట కాలం ఇంటి కాడా ఉంట సారు...

కలిసిమెలిసి కలోగంజో తాగెటోల్లం...

పిల్లగాన్లు కన్నులల్ల... విడవకుండా మెదులవట్టె...

ఇంటిదాని దుఃఖమెమో... ఆగకుండా తరుమవట్టె...

ఏమి జేత్తు ఏమి జేత్తు ఏమి జేత్తు ఏమి జేత్తు ఏమి జేత్తు ..........

3.బస్సులొద్దు, బండ్లు వద్దు... అయ్యా సారూ...

**ఇడిసి పెడితే నడిసి నేను పోతసారు...**

బస్సులొద్దు, బండ్లు వద్దు... అయ్యా సారూ...

ఇడిసి పెడితే నడిసి నేను పోతసారు...

ఈ లాక్డౌన్ కాలంలో నానా ఇబ్బందులు పడిన వలసకూలీల జీవితం వర్ణనాతీతం. పిల్లలు తల్లులు పిల్లలతల్లులు ముసలోల్లు ముతకోళ్ళు అందరూ దారిపొడుగునా నడుస్తూ చీమల బారుళ్ళ కనిపించారు. బతుకులు చిన్నవి. పేదఅనే పెద్ద రోగం ఉండనే ఉంది. ప్రభుత్వ వ్యవస్థల్ని సైతం కదిలింపజేసి తక్షణ సహాయ చర్యలు చేపట్టేలా చేసిన ఘనత ఈ పాటది. రచనా స్వరకల్పన గానం అన్నీ ఆదేశ్ రవన్ననే.ఈ పాటను వర్ణించాల్సిన అవసరం లేదు. తప్పనిసరిగా అందరూ వినాల్సిన చూడాల్సిన పాట. సౌండ్ ఇంజినీర్ గా పనిచేసే ఆదేశ్ రవి ఏ బాక్ గ్రౌండ్ సంగీతం లేకుండా సహజంగా ఆలపించారు.

**రామ్ మిరియాల: – రామ్ మిరియాల, రచయిత–గాయకుడు–స్వరకర్త.** చేతులెత్తి మొక్కుతా చేయి చేయి కలపకురా అనే పాటరాశారు. రామ్ మిరియాల ఆ పాటను గురించి తానే స్వయంగా వెలిబుచ్చిన అభిప్రాయాలను గమనిస్తే‘‘పాపులారిటీ కోసం చేసిన పాట కాదిది. ప్రస్తుత సందర్భంలో ప్రజలకు అవసరమని ‘చేయి చేయి కలపకురా’ చేశా. ఒక్క రాత్రి రెండు మూడు గంటలు కూర్చుని పాట రాసి, స్వరపరిచా. మొదట పాట రాద్దామని అనుకోలేదు. ఇన్స్టాలో నాలుగు లైన్లు పోస్ట్ చేయాలనుకున్నా. రాశాక, ఏదో వెలితిగా అనిపించి పాట చేశా. నాకు రాయడం, పాడడం, స్వరపరచడం వచ్చు కాబట్టి ఇంట్లో కూర్చుని చేయడానికి ఇబ్బంది అనిపించలేదు. వీడియో చేసేలోపు అభిప్రాయం తెలుసుకుందామని స్నేహితులకు పంపించా. అది వైరల్

కావడంతో పాటు 'ఏబీఎన్–ఆంధ్రజ్యోతి' వరకూ వచ్చింది. కరోనా తీవ్రత చాలామందికి తెలియడం లేదు. టీవీల్లో చూస్తున్నాం... బడ్డీకొట్లు దగ్గర వెనుక నుండి సిగరెట్లు కొని కాలుస్తున్నారు.స్నేహితులతో సరదాగా కబుర్లు చెబుతున్నారు. పని లేకున్నా కొంతమంది రోడ్ల మీదకు వస్తున్నారు. దీని వల్ల వాళ్లకు కరోనా అంటుకోవడమే కాదు, వాళ్ల నుండి ఇంట్లో కుటుంబానికి అంటుతుంది. ఒక్కరి ఆరోగ్యం పాడైతే వాళ్ల కుటుంబం, తర్వాత సమాజం పాడవుతుంద"ని బాధ్యతగా ఉండమంటాడు. ఇది హాస్యభరితంగా ఉంటుంది.ఈ పాత మనలోని భయాన్ని పోగొట్టి చేయవల్సిన పనుల్ని ,బాధ్యతల్ని గూర్చి ఆలోచింపచేస్తుంది.

**చేతులెత్తి మొక్కుతా... చేయి చేయి కలపకురా...**
**కాళ్లుకుడా మొక్కుతా... అడుగు బయట పెట్టకురా 2**
**ఉన్నకాడే ఉండరా... గంజి తాగి పండరా...**
**మంచి రోజులు వచ్చేదాకా నిమ్మలంగా ఉండరా[2]**
**సిగరెట్లు...చాక్లెట్లు...రోడ్ల మీద ముచ్చట్లు...**
**బతికుంటే సూసుకుందాం... ఇప్పుడైతే బంద్ పెట్టు...**
**ప్రజలందరి ప్రాణాలు నీ చేతులో ఉన్నాయ్ రా...**
**బాధ్యతగా మెలిగితే నువ్వే భగవంతుడురా[2]...**
**యుద్ధానికి సిద్ధమా... రోగం తరిమేద్దామా...**
**ఆయుధాలు లేవురా హృదయం ఉంటే చాలదా[2]...**
**కష్టాలు ఉండబోవు కలకాలం సోదరా...**
**కాలం మారేదాకా ఓపికంత పట్టారా...**
**నీ కోసం... నా కోసం... నీ నా పిల్లల కోసం...**
**పగలనకా... రాత్రనకా... సైనికులై సాగినారు... [[2**
**ప్రాణాలే పనం పెట్టి... మన కోసం పోరుతుంటే...**
**భాధ్యత లేకుండామనం వారికి బరువు అవుదామా[2]**
**అరె! లోకం అంటే వేరు కాదు నువ్వే ఆ లోకం రా...**
**నీ బతుకు సల్లగుంటే లోకానికి చలువ**

**M.Mకీరవాణి**:ప్రఖ్యాత సంగీత దర్శకుడు కీరవాణి కూడా కరోనాపై ఓ పాట చేశారు. తను సంగీతం అందించిన హిట్ సినిమా స్టూడెంట్ నెం.1 చిత్రంలోని ఎక్కడో పుట్టి ....ఎక్కడో పెరిగి పాటకి పేరడీగా... ఎక్కడో పుట్టి ఎక్కడో పెరిగి... ఇక్కడే చేరింది మహమ్మారి రోగమొక్కటి అంటూ సాహిత్యం చేర్చి రూపొందించారు.తెలుగు రాష్ట్రాల్లో కరోనా వైరస్ అంతకంతకూ వ్యాప్తి చెందుతున్న వేళ ఈ వీడియోలు, పాటలు ప్రజల్ని అప్రమత్తం చేస్తున్నాయి. స్వయంగా ఆయనే స్వరపరిచి పాడిన ఈ కరోనా పాటకు మంచి స్పందన లభిస్తోంది..

**'ఎక్కడో పుట్టి ఎక్కడో పెరిగి.. ఇక్కడే చేరింది మహమ్మారి రోగమొక్కటి..**
**'అదిగో పులి అంటే ఇదిగో తోక అని బెదరకండి..**
**విందులు వినోదాలు కాస్త మానుకోండి ..**
**బతికుంటే బలుసాకు తినగలమని తెలుసుకోండి ..**
**ఇంట్లోనేఉండండి ఇష్ట దైవంను ప్రార్థిస్తూ ఉండండి ..**
**అనుమానం వచ్చినప్పుడల్లా చేతులు కడుక్కుంటూ ఉండండి** అంటూ అద్భుతమైన సాహిత్యం అందించారు కీరవాణి. ఇక ఈ భయంకరవైరస్‌ను అరికట్టడంలో డాక్టర్లు, నర్సులు, పోలీసులు శానిటైజేషన్, మెడికల్ డిపార్ట్మెంట్ల కష్టాన్ని కూడా తెలియజేస్తూ ఈ పాటలో వివరించారు కీరవాణి.

రామ్ గోపాల్ వర్మ రాసిన పాట: అది ఒక పురుగు కనిపించని పురుగు కరోనా అనే పురుగు ని బతుకుకి ఒక చిరుగు అయినా చివరికి మంచే జరుగు ఎందుకంటే అది ఒక పురుగు కరోనా అనే పురుగు నలిపేద్దమంటే అంత సైజు లేదు దానికి పచ్చడి చేదామంటే అంత సైజు లేదు దానికి ... అంటూ ఇలా సాగిపోతుంది ఈ పాట .

**రఘుకుంచె** ఒక ప్రత్యేక పాట ద్వారా పాడిన ప్రదర్శించడం అన్ని తెలుగు సంగీత అభిమానులకు మహమ్మారి పరిస్థితి సమయంలో ప్రస్తుతం చుట్టూ ...

**పెద్దపల్లి రోహిత్ కౌశల్**సతాజా **తెలుగు** ఇన్స్పిరేషనల్ సంగీతం వీడియో **సాంగ్** 'లెట్స్ ఫైట్ **కరోనా**' చెక్ అవుట్ సుంగ్ రోనా వైరస్ మీద, తీసుకోవాల్సిన జాగ్రత్తల మీద ఆల్వాల్ కి చెందిన గిరెందర్ రావు ఒక పాట రాశారు. జానపద బాణ...

**భీమనాథుని సదానందం : ఈయన కూడా** కరోనాపై ఒక పాట రాశారు.10 ఏప్రి, 2020 – కరోనా వ్యాప్తి నేపథ్యంలో వ్యక్తిగత పరిశుభ్రత చాలా ముఖ్యమని చెప్పే ఓ పాట ఇప్పుడు తెగ వైరల్ అవుతుంది. ... ఏది ఏమైనా ప్రస్తుతం కరోనాపై సాగుతున్న పోరాటంలో ఈ పాట తెలుగు రాష్ట్రాల ప్రజలకు మంచి స్ఫూర్తిని ఇచ్చిందని తప్పకుండా చెప్పవచ్చు

**సింధూరం రమేశ్**పల్లవి :'ఎక్కడి ఈ పాడు రోగము మనుషుల్ని వనికిస్తూ ఉంది రా ,

కరోనా వైరస్సు పేరుతో లోకాన్నే భయపెట్టుతోందిరా'

అనే పాట రాయగా సారి హరన్ ఈ పాటని ఆలపించాడు . మధురమైన సంగీతం ఈ పాటలో మనం ఆస్వాదించవచ్చు .

**కోటి గారి పాట**

చిన్నదిలే మనలో ఉన్న **ధైర్యం** కన్నా

**జాగ్రతలు** పాటిస్తే ఎదిరిద్దమ్ చిన్న

ఏముంది విలువైంది **మన ప్రాణం** కన్నా

నీ చేతల్లోనే కదా భవిత

ని వైపుకంటూ రాదే కలత

లెట్స్ ఫైట్ దిస్ వైరస్

సింప్టంసు ఉంటే ఇసోలేషన్ మిన్న

**ముగింపు :**కరోనా పై వచ్చిన ఈ పాటలన్నీ ప్రజలను విపరీతంగా ఆకర్షిస్తున్నాయి. ప్రజల్లో చైతన్యాన్ని కలుగజేస్తున్నాయి. వందమాటలు చేయలేని పని ఒక్క పాట చేస్తుందనడంలో సందేహం లేదు.

# మా అమ్మ కోసం

-K DURGA II B.COM

సరిపల్లి అనే గ్రామం లో వీరన్న త్రిమూర్తులు అనే దంపతులు ఉన్నారు. వారికి ముగ్గురు కుమార్తెలు 1. సూర్యావతి 2. లక్ష్మి 3. శ్రీవాణి. సూర్యావతి ఇంట్లో పెద్దమ్మాయి. అందరూ గారాబంగ చూసేవారు. సూర్యావతికి 16 సంవత్సరాలు వచ్చాయి. ఆమె కొంచెం బొద్దుగా ఉండడంతో అందరు వివాహం జరిపించమని తొందర పెట్టారు. దానితో ఆమెకు కృష్ణ అనే ఆయనతో ఏప్రిల్ 24,2002 లో ఘనంగా వివాహం జరిపించారు.పెళ్లి జరిగిన 3 సంవత్సరాలు తరువాత ఆమె గర్భవతి అయ్యింది.2 నెలలకే గర్భం పోయింది. సూర్యావతి చాలా చింతించింది. కొన్నాళ్ళకు మళ్ళీ గర్భవతి అయ్యింది. దుర్గమ్మను ఎక్కువగా పూజించేది,తనకి అమ్మాయి పుడితే దుర్గ అని పేరు పెడదాం అని అనుకుంది. 9 నెలలు నిండాక మార్చి 11, 2005, శుక్రవారంన ఒక పాప పుట్టింది.ఆ పాప నేనే.

మా అమ్మ కోరుకునట్టు అమ్మాయినే పుట్టాను. అమ్మ నా జాతకం చూపిస్తే పేరు పెట్టడానికి 'దు' అనే అక్షరం వచ్చింది. అమ్మ అనుకున్నట్టు దుర్గ అని నాకు పేరు పెట్టింది. నన్ను అమ్మ బాగా చూసుకునేది. 2 సంవత్సరాలు తరువాత తమ్ముడు పుట్టాడు. తాతయ్య అప్పటికే చనిపోవడంతో ఆ పేరు తమ్ముడుకి పెట్టారు. నా చిన్నతనంలోనే తాతయ్య కాలం చేసారు. అమ్మమ్మ, ఇద్దరు పిన్నిలు చాలా కష్టాల్లో మునిగిపోయారు. 2 వ పిన్నికి అప్పటికి 13 సంవత్సరాలు, చదువు ఆపేసి కుటుంబం కోసం హైదరాబాద్ వెళ్లి కష్టపడి పనిచేసి, డబ్బులు పంపించేది. మా నాన్న మద్యం తాగడం, జూదం,సిగరెట్లు తాగడం చెడుస్నేహం వలన వాటికి అలవాటు పడ్డారు. అంతకు ముందు బాగానే సిమెంట్ బస్తాలు,నూతివరలు పొయ్యడంద్వారా డబ్బులు సంపాదించేవారు,ఎంతో ఆనందంగా ఉండేవాళ్ళం.

ఈ చెడు వ్యసనాల వలన డబ్బులు అన్నీ వాటికే ఖర్చు పెట్టేవారు. ఇంటికి సరిగ్గారాకుండా, మమ్మల్ని పట్టించుకోకుండ ఉండేవారు. బియ్యం తీసురమ్మని అమ్మ చెప్తే ఇప్పుడే వస్తాని సాయంత్రం వచ్చేవారు. అమ్మ అన్నం తినకుండా, తమ్ముడుకి కూడా పెట్టలేక అలానే పస్తు ఉండేది. నేను అమ్మమ్మ దగ్గరే ఉండేదానిని. చిన్నప్పటినుండి నేను సరిపల్లిలోనే చదువుకునే దానిని.మా నాన్న తాగడం కోసం మా మీద చెప్పి అప్పులు కూడా చేసేవాడు. అమ్మవాళ్లు ఉన్న ఇంటి యజమాని మేము వెళ్ళినప్పుడు మాకు చెప్పారు. మీ అమ్మాయిని మీ దగ్గరే ఉంచుకోండి ఇక్కడ ఉంటే బతకదు అన్నారు. అమ్మమ్మ అమ్మ, నాన్న, తమ్ముడుని పెడన నుంచి, అక్కడ అప్పులు అన్నీ తీర్చి ఇక్కడకి తీసుకు వచ్చింది. నాన్న సరిపల్లిలో కూడా చెడు వ్యసనాలతోనే ఉన్నాడు. మా చిన్నపిన్ని మా అందరిని పోషించేవారు.నాన్న మాకు ఆరోగ్యం బాలేదని అబద్ధం చెప్పి అప్పులు చేసేవారు. అమ్మ నిరంతరం బాధపడుతూనే ఉండేది. మా చిన్న పిన్ని మమ్మల్ని,మా పెద్ద పిన్ని పిల్లల్ని చదివించింది .

మా పుట్టిన రోజులు జరిపించి అందరిని పోషించేది. కష్టపడి తన చేతులు వంట చేస్తున్నప్పుడు చాలాసార్లు కాలిపోయాయి. ఆరోగ్యం బాలేకున్న పనిచేసి ఇల్లు కట్టింది. మా కుటుంబంలో దేవత మా పిన్ని (శ్రీవాణి ). అందరం పిన్ని దయవల్ల ఆనందంగా గృహ ప్రవేశం చేశాము. నేను అప్పుడే 5 వ తరగతి పూర్తిచేసి, 6 వ తరగతిలో జాయిన్ అయ్యాను. వర్షం వచ్చినప్పుడు తలపై కవర్ వేసుకుని వెళ్లేదాన్ని, సంచి బ్యాగ్ వేసుకుని, సైకిల్ మీద వెళ్లేదానిని. నాకు తోడుగా నా

చిన్ననాటి స్నేహితురాలు హేమతో కలిసి స్కూల్కి వెళ్ళేవాళ్ళం. అక్కడ అందరు స్నేహితులు అయ్యారు.అలా ఎంతో సంతోషంగా స్నేహితులందరితో కలిసి పదో తరగతిలోకి వెళ్లాను. పదో తరగతిలో ఎంతో ఉత్సాహంగా అందరం పోటీ పడుతూ చదివే వాళ్ళం. ఆరో తరగతి నుంచి నేను హారిక హర్షిత వసంత హేమ చిన్నారి మేమందరం ఒక గ్రూప్ గా ఏర్పడి చదువుకునేవాళ్ళం. నేను పదో తరగతి చదువుతున్నప్పుడు నాకు లిఖిత, సునీత, పద్మ, రాజేశ్వరి, రామలక్ష్మి అనే స్నేహితులు ఏర్పడ్డారు. మేము అందరం ఎగ్జామ్స్ కి చాలా బాగా ప్రిపేర్ అయ్యాం. ఇంతలోగా కరోనా అనే మహమ్మారి వల్ల పబ్లిక్ ఎగ్జామ్ రాయలేకపోయాం.ఆరో తరగతి నుంచి పదో తరగతి వరకు రంగనాయకమ్మ మేడం, స్వర్ణకుమారి మేడం, చాలా మంచిగా ఉండేవారు మాతో. మ్యాథ్స్ సబ్జెక్టు కి లక్ష్మీ మేడం వచ్చేవారు. ఆ మేడం చాలా గట్టిగా కొట్టేవారు. అందరికీ ఆ మేడం అంటే చాలా భయం. చాలా చిరాకుగా అనిపించేది.

ప్రతి బెంచిలో ఒక చదివే అమ్మాయిని కూర్చోబెట్టి ఇంకొక నలుగురిని కూర్చోబెట్టేవారు. రేవతి అనే ఒక అమ్మాయి ఉండేది. చాలా మంచిది. ఎప్పుడు నవ్విస్తూ ఉండేది. ఒక రోజు హిందీ మేడమ్ క్లాసులో పాఠం చెబుతున్నప్పుడు మేడం దాదుర్ అంటే ఏంటి అని అడిగారు. నేను మేడకు అని హిందీలో చెప్పాను. అప్పటినుంచి నా స్నేహితురాలు కరుణ మెండక్ అని నాకు పేరు పెట్టింది. ఇంకా అందరూ అప్పటినుంచి నన్ను మెండకు, దాదూర్ అని పిలుస్తారు. ఇది నా ముద్దు పేరు. నేను ఎనిమిదవ తరగతి చదువుతున్నప్పుడు, మా నాన్నగారికి పక్షవాతం వచ్చింది. అప్పటి నుంచి అమ్మకోసం కష్టపడి ఉద్యోగం తెచ్చుకోవాలని అనుకుంటున్న. నాన్నకి ఆరోగ్యం బాలేకపోవడం వలన దానితో మేము చాలా ఇబ్బందులు ఎదుర్కొన్నాం .

అప్పటినుంచి నేనే సంతలకు వెళ్లడం, నేనే బయట ఏదైనా తీసుకురావంటే తీసుకురావడం ఇంకా అప్పటినుంచి పనులన్నీ చేయడం నేర్చుకున్నాను .మా పిన్ని అక్కడి నుంచి డబ్బులు పంపిస్తే మా అమ్మమ్మ నాన్న ఆరోగ్యం కావాల్సినవన్నీ చూసేవారు.మా నానమ్మ వాళ్లు మాత్రం వచ్చి పలకరించి వెళ్లిపోయేవారు అంతే. అమ్మకి ఏమిచెయ్యాలో తెలియక ఏడుస్తూ ఉండేది .తమ్ముడు అప్పటినుంచి కష్టపడడం మొదలుపెట్టాడు. సూపర్ మార్కెట్లో పనిచేసేవాడు. మా అమ్మమ్మే నాన్నని, అమ్మని, తమ్ముడుని, నన్ను చూసేది.

మా అమ్మ చిన్నప్పుడు నుంచి ఎక్కడికి వెళ్లకుండా ఇంట్లోనే పెంచారు. కాబట్టి ఆవిడ ఎక్కడికి వలేదు కాదు వెళ్ళనన్నా ఎంతో భయంతో ఉండేది అందుకనే అమ్మమ్మ చూసుకునేది మా అందరిని. నేను చదువు మానేసి ఇంట్లో సహాయపడతా అన్నాను వద్దు చదువుకోమని అమ్మమ్మ పిన్ని అందరూ చెప్పడంతో ఇంకా జాగ్రత్తగా ఇంటర్లో జాయిన్ అయ్యాను.నేను ఇంటర్లో జాయిన్ అవ్వడానికి వెళ్ళినప్పుడు నాకు భవాని అనే మాతో చదువుకున్న అమ్మాయి కనిపించింది ఆ అమ్మాయిని చూశాను గాని మాట్లాడితే ఏమ్అంటుందో అని మాట్లాడలేదు.ఇంటర్ కాలేజీలో జాయిన్ అయిన తర్వాత

లిఖిత కరుణ భవాని నేను ముంతాజ్ అనే మేమందరం కె. బి. ఎల్. డి అనే గ్రూప్ గా ఏర్పడ్డామ ం.అందరం పోటీగా చదివేవాళ్లం,

ఎప్పుడు నవ్వుతూనే ఉండేవాళ్ళం నేను కరుణ, భ లంచ్ బ్రేక లో షాప్కి వెళ్లి అలా తిరిగి ఎప్పుడో వచ్చేవాళ్ళం.ఇంటర్ మొదటిసంవత్సరంలో ఫస్ట్ ర్యాంక్ వచ్చింది నాకు, మా అమ్మకి చెప్పా చాలా సంతోషించింది.నాన్న ఆరోగ్యం బాలేదని అప్పటినుంచి నేను తొమ్మిదో తరగతి చదువుతున్న అప్పటినుండి మా కోసం అమ్మ వేరే ఊరు వెళ్లి అక్కడ కష్టపడేది ఇప్పటికీ మా కోసం కష్టపడుతూనే ఉంది అందుకనే నా జీవితంలో ఏద్దైనా అయ్యి మా అమ్మకి చూపించాలని అనుకుంటున్నా. మా నాన్నల మా అమ్మ మమ్మల్ని వదిలేయకుండా మా కోసం ఎంతగానో కష్టపడి అందుకనే మ ా అమ్మంటే చాలా ఇష్టం మా అమ్మ తర్వాతనే ఎవరైనా నా జీవితంలో.మా చుట్టుపక్కలవాళ్లు చదువు మానేసి పెళ్లి చేసుకో. ఈ చదువులు వల్ల ఏమ్ ఉండదు అన్నారు. ఎంతో ఇబ్బంది పెట్టారు పెళ్లి చేసుకోమని. అమ్మ మాత్రం నిన్ను చదివించేది నేను. నువ్వు ఎంతయినా చదువుకో అని నాకు ధైర్యం చెప్పింది. మా చుట్టు పక్కన వాళ్ళు చాలా మాటలు అన్నారు.చాలా రోజులు ఏడిచాను. అమ్మ నేను ఒకసారి గొడవ పడ్డాము, అమ్మ వేరే ఊరు వెళ్ళిపోయిందని అక్కడ కి వెళ్లి గొడవ చేశా.

అమ్మ కోపం పడిందని నేను చాలా ఏడిచా. నన్ను తిట్టింది కూడా. అమ్మ తరువాత నా దగ్గరకు వచ్చి సారీ చెప్పింది.అప్పటినుంచి అమ్మ ఎప్పుడు నన్ను ఏమి అనదు. ఏది చెప్పినా కాదనదు.అన్నివిషయాల్లో స్నేహితురాలిలా తోడుగా ఉంటుంది. ఇప్పటికీ సారీ చెప్తూనే ఉంటుంది. ప్రస్తుతం నేను s ch vp mr govt degree college లో 1st B com cimputers చదుతున్నాను. కళాశాల బాగుంది. టీచర్స్ పాఠాలు బాగానే చెబుతున్నారు. నేను, కరుణ, భవాని, రేవతి, అపరంజిత మేమందరం ఒక గ్రూప్ గా ఉంటాము. నేను, కరుణ, భవాని బెస్ట్ ఫ్రెండ్స్. ఎప్పుడు నవ్వుతూ, అల్లరి చేస్తూ ఉంటాము. కొంచెం చదువుతాం అనుకోండి. ఫస్ట్ సెమ్ రాశాము, రిజల్ట్స్ కోసం ఎదురుచూస్తున్నాం. 2 వ సెమ్ కి సిద్ధం అవుతున్నాం. ఏదేఏమైనా నేను చాలా అదృష్టవంతురాల్ని. ప్రాణంగా ప్రేమించే అమ్మ, తోడుగా కుటుంబం, మంచి స్నేహితులు నా జీవితంలో ఉన్నందుకు. మీరు ఎప్పుడు నాతోనే ఉండాలి అని కోరుకుంటూ....

# వర్ణాల పూలవాన ఆమె కవిత్వం

– డాక్టర్ సుంకర గోపాల్
GDC TADEPALLIGUDEM

చాలా కాలంగా ఆమె పేరు పత్రికల్లో చూస్తూనే ఉన్నాను. ఆమె కవిత్వాన్ని చదువుతూ ఉన్నాను. గమనిస్తూ ఉన్నాను. భావాల కుండపోత వినిపిస్తుంది .కనిపిస్తుంది. కవిత్వంలో తాజాతనం ఉంటుంది .మన భుజం మీద చేయి వేసి ఆత్మీయ మిత్రుడు మాట్లాడినట్లు కవిత సాగుతుంది. భావోద్వేగాల పల్లవిలానడుస్తుంది. విస్తారమైన జీవితానుభవం కవితల్లో అంతర్లీనంగా కనిపిస్తుంది.

అయితే ఈ కవయిత్రి ఇప్పటివరకు కవిత్వ సంకలనం వెలువరించలేదు. కానీ కవిత్వం నుండి దూరం కాలేదు. పదాల్లో లాలిత్యం కనిపిస్తుంది. మానవ సంవేదనల వైచిత్రి ద్వారా కవితలు నడుపుతూనే మరో పార్శ్వంలో ఆత్మాభిమానం,మానవ సంబంధాలపట్లఆందోళన ,ఆక్రోశం ఇవి ఆమె కవిత్వంలో కీలకమైన మూలాలుగా అనిపిస్తాయి.

కవిత్వమంటేసమాజ ముఖ చిత్రం అనే మాటను బలంగా నమ్మారు .ఆ దిశగానే కవితలు రాస్తున్నారు .ఒక తాత్విక సంవేదన మనల్ని స్పృశిస్తూ ఉంటుంది .చాలా తేలిగ్గా కవిత్వం చేసినట్టు కనిపించినా ఆ లోలోపల సంఘర్షణ, చుట్టూ జరిగే సంఘటనల కలచివేత కలసి పరిపక్వతతో కూడిన వాక్యం మనల్ని ఆలోచింపజేస్తుంది .ఆమె టోన్ మార్దవం గా ఉంటుంది. సంకెళ్ళను బద్దలు చేసే పాట పాడుతుంది. పురిటి కిరణాల వెలుగు ప్రత్యక్షమవుతుంది. దాదాపు 20 సంవత్సరాల నుంచి కవిత్వం రాస్తున్నారు. ఆమె చాలా అమాయకంగా మంచి కవిత్వం రాస్తున్నానా అని అడుగుతుంది. ఆమె కవితలలో ప్రవాహ గుణం ఉంది. కవితలో మొదటి వాక్యం చదవగానే , ఆమె వాక్యం దగ్గర అవుతుంది. లోపల కవిత్వ రసాయనిక చర్యలు జరుగుతూ ఉంటాయి. దృశ్యాలు నిలబడతాయి .విచ్చుకునే పూలు ,చల్లని వెన్నెల వరద ,పురాస్మృతుల పున్నాగ పరాగం ,ఒక మాధుర్య రవళి లో మనం తడిచి ముద్ద అయిపోతాం. జీవన తాత్వికత ను ఎలా చెప్పిందో చూడండి.

రెల్లు పూల గాలుల మధ్య
వేదనా ...వెన్నెలా జమిలీగా చెంత చేరి
"చింత" చెట్టుకు కట్టిన" ఊయల"ను ఊపుతూ
జోల పాడుతున్నప్పుడు
మనోధర్మ గమకాల్లో నిలితిరిగిన మనసు
వెతల కథల లిపి నేర్చుకుంటుంది
గాయపడ్డ పరిమళాల పుప్పొడి నచ్చుకోగానే
తెలివెన్నెల వంటి మెలకువ
వెలుగు చీకటని రెండు అనుకుంటాం కానీ
వెంట ఉండేది ఎప్పుడూ చీకటే
వెలుగు అప్పుడప్పుడు వచ్చి పోయేదే " వ్యాకుల రాగం,(14.11.2016, నవ్య)

ఆవాల శారద , ఈ పేరు కవిత్వంతో పరిచయం ఉన్నవాళ్లకి పత్రికల్లో సాహిత్యం చదివే వాళ్ళకి సుపరిచితం. 21వ శతాబ్దంలో కూడా స్త్రీ పురుష సంబంధాలు ఎలా ఉన్నాయో ఆదిపత్యం ,పరాధీనత వంటి లక్షణాలను ప్రశ్నిస్తూ ఆలోచించమని అనేక కవితల్లో శారద ఆవిష్కరించారు. కంటి చూపు దగ్గర నుండి మొదలయ్యే ఆంక్షలు సహజాతాలకు

గీసే హద్దులు, స్వప్నాలను కత్తిరించి ముక్కలు చేయడం ,అన్ని క్షణాల మీద పెత్తనం వంటి మేల్ డామినేషన్ లక్షణాలను గుర్తుచేస్తుంది .నిలదీస్తుంది .కొన్నిసార్లు నిరాశ చెందుతుంది. నిరసన తెలియజేస్తుంది.

"బతుకు ఒడ్డున నిలబడి జీవ కాంతి కోసం దేవులాడుతూ నేను
నా స్వప్నాలను కత్తిరించి ఇసుక బొరియల్లో సమాధి చేస్తూ నువ్వు
నా ఆకాశాన్ని నే మోసుకుపోతుంటానా
నువ్వేమో దానికి దుఃఖపు రంగు పులుముతావు" ( సోచ్– కవిత–2018)

పై వాక్యాలకు ఎలాంటి వ్యాఖ్యానము అవసరం లేదు. చాలా స్పష్టంగా ఉంది. ఆ కవితకి ఎలాంటి భాష అవసరమో అట్లాంటి భాషను శారద అప్రయత్నంగా తెచ్చుకున్నారు. శారద సగటు స్త్రీ మానసిక వేదననే గాక ,బయట ప్రయాణాల్లో మద దాహంతో ఏదో ఒక నెపంతోనూ స్త్రీ శరీరాలను స్పృశించడం వస్తువుగా తీసుకొని నెత్తురోడని గాయాల పేరుతో రాసిన కవిత విశిష్టమైంది. తమ ఉద్రేకాలను ఉన్మాదంగా మార్చుకునే కొందరు మగవారి అసహ్యపు చేష్టల్లో నలిగిపోయే స్త్రీల బాధను వ్యక్తీకరించిన విధానం చూడండి.

"ఎత్తుగడలకు కొదవేముంది గానీ
ఎత్తుకొలతల మాంసపు ముద్దలు
లైంగిక వినియోగాలవడమే విషాదం
దేహాలది ఏముంది
కను ముక్కులు ఒక్క తీరే
ఒంపులను గుచ్చే వంకర చూపుల
గాయాలే వేరు వేరు
ఇసుకరాలని ఒత్తిళ్ళలో
రొమ్ము నొక్కి తిమ్మిరి తీర్చుకునే దొకడు"(నెత్తురోడని గాయాలు,కవిత –2021)

ఈ కవిత ఎత్తుగడే ఎత్తుగడతో ప్రారంభమైంది లోపల బయట మొహరించిన అభద్రత వలయాల అవ్యక్త వేదనల కథలను మన ముందుకు తెచ్చింది. Me too నేపథ్యాన్ని పురాణ కాలంవైపు చాలా తార్కికంగా కవయిత్రి తీసుకెళ్తుంది ఈ పరిస్థితి ఇప్పటిదా అంటూ

రావణ చెరలోని అసహాయ శోకదగ్ధ సీతది
నిండు సభలో నిస్సహాయ ఏక వస్త్ర ద్రౌపదిదీ
అనసూయ నుంచి అలిస్సా మిలాలో దాకా
ఏ అమ్మాయిని కదిలించినా చాలు
మనోకామ దుర్గంధాల మగ్గి
గడ్డి పోచలయ్యే మానాభిమానాలే
నెత్తురుడని గాయాల రహస్య విస్ఫోటనాలే (కవిత–2021)

మద దాహంలో మురికి నిండిన మగదేహాలను కాళ్ళ మీద బోర్లా పడుకోబెట్టి మైల స్నానం చేయించాలంటుంది. అయితే అందుకు ఎన్నెన్ని మహా సంద్రాలు సేకరించాలో అనేఅతిశయోక్తి ద్వారా తన అసహ్యాన్ని తెలియజేస్తుంది.

కవిత్వం అంటే కేవలం అక్షరాలను పేర్చడం కాదు. మనిషి ఊహా శక్తికి కొత్త సవాళ్లను విసిరేది కవిత్వం. కవిత్వం కాల్పానికి సాహిత్యం అన్న విషయం మనకు తెలుసు. కవిత్వం ద్వారా మన భావా వేశాలు అనుభూతులను అనుభవాలను మనిషి అంతరాంతరాలను ప్రభావితం చేసే లక్షణం కవిత్వానికి ఉంది. కవిత్వం మనిషి భావ ప్రకటన అయినప్పటికీ , అది అంతరాత్మతో సంభాషణగా మనం భావించాలి. శారద కవిత్వాన్ని చూసినప్పుడు చదివినప్పుడు ఈ మాటలన్నీ గుర్తుకొస్తూ ఉంటాయి. ఆమె స్వచ్ఛమైన మానవ భావావేశాలను ప్రతిబింబించేలా కవిత్వం రాసింది.

ఆమె కవిత్వంలో ఉన్న భావ తీవ్రత మనల్ని కదిలిస్తుంది. ఒక లలితమైన భాషను వాడుతూనే వాక్యంలో వేగాన్ని తీసుకురాగలిగింది. శారద కవిత్వంలో మనం రెండు రకాల పనిముట్లను గమనించవచ్చు. ధ్వనితోపాటు భావప్రదమైన పనిముట్లను ఉపయోగించగలిగారు. ఆమె రాసిన అనేక కవితల్లో జీవన తాత్వికత చాలా సహజంగా తొంగి చూస్తూ ఉంటుంది.

"రేవు నొదిలిన
నావను చూసి
ఊపిరాడని నది
తడార్చుకుంటుంది
తల్లి వేరు నుంచి తెగిపడ్డ తరువును చూసి
కొత్త పాట ఇక లేదని
దిగులు పిట్టకు తెలిసిపోతుంది" ( 12.2.2023, సాక్షి ఫండే)

జీవితంలో కొంత ప్రాణవాయువుని పోగేసుకోవాలని సున్నితంగా సూచన చేస్తుంది. మనిషి జీవితం ఓటి కల గా పగిలిపోక ముందే ,కడపటి రేవుకు చేరే ముందే ,జీవితంలోనే చిట్టచివరి వాక్యం రాయకముందే స్వస్థక్షణాల్ని కూర్చు కోవాలని పసరు జ్ఞాపకాన్ని రాస్తుంది. శారద కవిత్వం చదువుతున్నంత సేపు మనం పసుపు పూల దారుల వెంట నడుస్తూ ఉంటాం. సారాంశం అనే కవితలు ఆమె జీవిత సారాన్ని గొప్పగా ఆవిష్కరింపజేసింది. అల్ బేలా **ఐచ్ పన్**

కవితలు పోటీ ప్రపంచంలో నేటి బాల్యం ఎలా కొట్టుమిట్టాడుతుందో చాలా సమర్థవంతంగా చెప్పారు. సార్వ కాలికమైన ఒక అనుభవాన్ని క్లుప్తంగా మనసుకు హత్తుకునేలా చెప్పడం శారదకి ఉన్న అదనపు బలం. తాను ఏ వస్తువు గురించి అయితే కవిత రాయాలని అనుకుంటుందో ఆ అంశంతో పూర్తిగా మమేకం కావడం ,దానిని కొద్దో గొప్పో అనుభవించడం ద్వారానే కవిత్వం రాసినట్టుగా మనకు అనిపిస్తుంది. తనది కాని ఏ అనుభవాన్ని ఆమె రాసినట్టుగా అనిపించదు. శారద రాసిన కవితల్లో కొన్నిట్లో మనకు మనం కనిపిస్తాం మరికొన్నిటిలో మన జ్ఞాపకాలు గుర్తుకొస్తాయి. కొన్ని కవితలు అనుభూతుల ప్రవాహానికి తీసుకెళ్తాయి. జీవిత సారాన్ని కొన్ని కవితలు దర్శింపజేస్తాయి. హిందీలో పెట్టిన శీర్షికలు చాలా బాగున్నాయి.

రేడియో వ్యాఖ్యాతగా పనిచేసిన అనుభవం, ఆ జ్ఞాపకాలు కొన్ని కవితల్లోకి ప్రవహించాయి. ఆ ప్రేరణతో ప్రభుత్వం రాయడం చూస్తాము. ఒక మంచి సంగీతం విన్నప్పుడు కలిగిన అనుభూతిని వర్ణిస్తూ కవితలు కొన్ని ఉన్నాయి.ఆ అనిర్వచనీయ అనుభూతికి తనపదాలతో పదచిత్రాలతో రూపం ఇవ్వటానికి శారద ప్రయత్నం చేశారు.

పదాల్ని భిన్నంగా కలిపి ఒక కొత్త ప్రభావాన్ని కలిగించే ప్రయత్నం కూడా గమనించవచ్చు. ఒక పాట విన్నప్పుడు లేదా సంగీతాన్ని ఆస్వాదించే సమయంలో కలిగిన గాఢమైన అనుభూతిని "ప్రాక్తన స్పర్శ" అనే కవితలో వ్యక్తం చేశారు. ఈ నేపథ్యంలో నాలుగైదు కవితలు రాసినట్టుగా అనిపిస్తుంది. ఇట్లాంటి కవితల్లో ఆమె తన ఆంతరంగిక ప్రపంచాన్ని

ఆవిష్కరించుకున్నట్లుగా తెలుస్తుంది. అట్లాంటి పాటలు విన్నప్పుడు ఆమె ఒక వివశత్వంతో పరవశంతో తీయని వేదనను అనుభవించినట్టుగా తన కవితల ద్వారా చెప్తున్నారు.

"ఏడేడు జన్మల క్రితం
రాగాల పూలతేరుపై
షికారు చేసిన సందడులను
సజీవం చేస్తుందా పాట
తనివి తీరని తపనలను
తన్వయత్వాలగా మార్చుకునే క్రమంలో
దేహమంతా పాటల తోట వికసించే వేళ
చేయి పట్టుకు లాగుతూ చిన్నారి పాప
చూపుడువేలుతో వానను చూపుతూ
వైభవంగా కురిసే వర్షం సాక్షిగా
ఒక చలన గీతాన్ని
పాపకు కానుకివ్వడానికి
మరోసారి వానవైపు నడుస్తాను (ప్రాక్తన స్పర్శ), కవిత–2013

ఇలా ఆ కవిత చదువుతున్నంత సేపు ఒక అనాది రాగం లోయలు ,మైదానాలు, బయళ్ళు దాటుకుంటూ మనకోసం వచ్చినట్టుగా ఉంటుంది. స్త్రీ జీవితం కేంద్రకంగా అనేక కవితలు ఉన్నాయి. అలుపెరగని కెరటం ,ఆమెన్ వంటి కవితల్లో నిర్మొహమాటంగా తన భావాన్ని వెల్లడించారు. మరణం కేంద్రకంగా కూడా కొన్ని కవితలు ఉన్నాయి. పోయేటప్పుడు రెండు గుప్పిళ్ళ శూన్యాని తప్ప ఏం పట్టుకు పోతావు? మాట్లాడు ఆనందంగా మాట్లాడు, మనిషితో మాట్లాడు, మొలకెత్తి నేల మీద వాలే సూర్యకిరణాల మాట్లాడు అంటూ మాట విలువని, మాట్లాడవలసిన అవసరాన్ని చెప్పారు.

జీవితమంత విస్తారమైంది కవిత్వం అని శారద గారికి తెలుసు. మనిషిని మృదువుగా పలకరించే కవిత్వం రాశారు. అణిచివేతకు గురయ్యే స్త్రీల పక్షాన మాట్లాడారు. రాసిందంతా గొప్ప కవిత్వం కాకపోవచ్చు. తనదైన గొంతు ఉంది. పరిహరించుకోవాల్సిన భాష పట్ల ఎరుక ఉండాలి. భావధారకు అక్కడక్కడ అడ్డుపడే పరిస్థితిని తొలగించుకోగలగాలి. కవిత నిర్మాణం పట్ల ఇంకాస్త మెరుగైన మెరుగైన ఆలోచన చేస్తే బాగుంటుంది. గాఢత విషయంలో కూడా మరికాస్త జాగ్రత్త అవసరం అనిపించింది .వ్యక్తీకరణలో వైవిధ్యం ఉండేటట్టు చూసుకోవాలి. ఏది కవిత్వం ఏది ఆ కవిత్వం అనే విషయాలు శారద గారికి తెలిసే ఉంటాయి. శారద గారు మనసుకి సాంత్వన ఇచ్చే కవిత్వం రాశారనడంలో సందేహం లేదు. కవిత్వం పట్ల ప్రేమతో ఉన్నారు. ఆమె త్వరలోనే ఒక పుస్తకంగా మనల్ని పలకరిస్తుందని ఆశిస్తున్నాను.

కవితా సంపాదకులకు నా ధన్యవాదాలు – డాక్టర్ సుంకర గోపాల్

November సంచిక లో ప్రచురితం.

# GST వస్తు, సేవలపన్ను (గూడ్స్అండ్సర్వీసెస్టాక్స్)

D.L.MadhuLathaII Bcom(voc)

(జీఎస్టీ) అన్నది భారతదేశంలో అనేక విడివిడి పన్నులను ఒకే పన్నులో విలీనంచేసేలా వచ్చిన పన్నుల వ్యవస్థ. దాన్ని 122 వ రాజ్యాంగ సవరణబిల్లు కింద రాజ్యాంగ (నూట ఒకటవ సవరణ) చట్టం 2016గాప్రవేశపెట్టారు. జీఎస్టీకౌన్సిల్,దానిఛైర్మన్కేంద్రఆర్థికమంత్రినిర్మలాసీతారామన్వస్తుసేవలపన్నునుపరిపాలిస్తారు.జీఎస్టీఅన్నదిభారతదేశవ్యాప్తంగాకేంద్ర, రాష్ట్రప్రభుత్వాలువిధించే పన్నుల బదులు వస్తువులు, సేవల తయారీ, అమ్మకం, వినియోగాలపైవిధించనున్నసమగ్రమైన పరోక్షపన్ను.

ఈ పద్ధతిలో జీఎస్టీ– నమోదిత వ్యాపారాలు తమ వాణిజ్య వ్యవహారాల్లో భాగంగా కొనుగోలుచేసే సాధారణ వస్తువులు, సేవలపై జీఎస్టీ విలువ మీదపన్ను మినహాయింపు పొందవచ్చు. వస్తువులు,సేవలపై పన్నువిధించే నిర్వహణ బాధ్యత సాధారణంగాఏకైకఅధికారివద్దఉంటుంది. 111 ఎగుమతులు మరియు SEZ అమ్మకాలుజీరో–రేటెడ్సప్లైలుగాపరిగణిస్తారు, దిగుమతులపైజీఎస్టీ కిందకు రాని కస్టమ్స్డ్యూటీనీ, దానితోపాటు దేశీయ వస్తువులు, సేవలకు పడేలాంటి జీఎస్టీని విధిస్తారు.

భారతదేశంలో పరోక్షపన్నుల విధానాన్ని సంస్కరించడంలో వస్తు, సేవలపన్ను (జీఎస్టీ) ప్రవేశపెట్టడంప్రాముఖ్యత కలిగినపరిణామం. పలు కేంద్ర, రాష్ట్రపన్నులను ఏకైక పన్నుగా[2] రూపొందించడంవల్ల రెండుమార్లు ఒకేపన్నుపడడంవంటి సమస్యలను పరిష్కరిస్తుంది, ఒకేజాతీయసాధారణ మార్కెట్సాధ్యమవుతుంది.




పన్నులోని సరళతవల్ల పరిపాలన, అమలుసులభంఅవుతున్నాయి. వినియోగదారులకోణం నుంచిచూస్తేవస్తువులమీద మొత్తంపన్నుభారం అంచనాల మేరకు 25 నుంచి 30 శాతం వరకూ తగ్గనుండడం, ఒకరాష్ట్రంనుంచి మరోరాష్ట్రానికి

రాష్ట్రసరిహద్దుల్లో పన్నుచెల్లింపుల గురించి గంటలపాటు నిలుపుదల లేకుండా రవాణా సాగడం, పెద్ద ఎత్తున రాతకోతలు తగ్గుదలవంటి ప్రయోజనాలు లభిస్తాయి.

**వస్తుసేవలపన్ను(GST) వల్లకలిగేప్రయోజనాలు (Advantages):**

1. పన్నులసరళీకరణవలనధరలుతగ్గేవీలున్నది. పేదరాష్ట్రాలులాభపడుతాయి. కేంద్రంనుంచివచ్చేఆదాయంఇదివరకుఎక్కువగాధనికరాష్ట్రాలకేపోయేది, ఎందుకంటేఆరాష్ట్రాలలోఎక్కువగాపరిశ్రమలుఉండటంవలన, కానిఇప్పుడుఆవిధంగాజరుగదు.

2. GST అమలువల్లప్రభుత్వఆదాయంపెరిగి, ఆర్థికవృద్ధిరేటుదాదాపు 2% వరకుపెరుగవచ్చుననిఅంచనా. దేశఎగుమతులకుకూడా 10% నుండి 14% వరకుపెరగవచ్చనిఒకఅంచనా.

3. పన్నులఎగవేతతగ్గుతుందిమరియుచాలామందివ్యాపారస్తులుపన్నుపరిధిక్రిందికివస్తారు GST రిజిస్ట్రేషన్నులభతరంకానున్నదికావునచాలామందివ్యాపారస్తులుఇండియాలోవ్యాపారంచేయవచ్చు.

4. వినియోగదార్లవ్యయార్హఆదాయంపెరుగుతుంది. అంటేచాలావరకువస్తువులధరలుతగ్గడంవల్లవారిఆదాయంలోపన్నులుపోనుఖర్చుచేయడానికిడబ్బుఉండేవీలున్నది. అంతేగాక, ఉత్పత్తిదార్లుమరియుఎగుమతిదార్లులబ్ధిపొందడమేకాకవారిలోపోటీతత్వంపెరుగుతుంది.

5. పన్నుల్లోపారదర్శకతవల్లవినియోగదారుడుమోసపోయేవీలులేదు. అంతేగాకఇప్పుడు GST అమలుతరువాతవారికొనుగోళ్ళకుతప్పనిసరిగాబిల్లుతీసుకోవడంవల్లఇదిసాధ్యమవుతుందిమరియువారిపైఆర్థికభారం కూడాతగ్గుతుంది. అంతేగాక, అన్నిరాష్ట్రాలలోకూడా "ఒకేపన్నువిధానం" వల్లఅన్నిరాష్ట్రాలులాభపడుతాయి.

6. పన్నులవసూళ్లలోలంచగొండితనంతగ్గుతుంది. 7. పన్నులఎగవేతకుఅవకాశాలుతగ్గడంవల్లదేశంలోనల్లధనం (Black Money) తగ్గుతుంది.

పన్నుశాతాలు

**సెంట్రల్జీఎస్టీ (CGST) అంటేఏమిటి?**

CGST (సెంట్రల్జీఎస్టీ) అంటే కేంద్రవస్తువులు మరియుసేవాపన్ను. అంటేరాష్ట్రంలో ఏదైనా వస్తువుల సరఫరాలేదా సేవలు పొందినప్పుడు కేంద్ర ప్రభుత్వానికి చెల్లించే పన్నును సీజీఎస్టీ (CGST) అంటారు. ఒకవ్యాపారవేత్త తన రాష్ట్రంలో మరొక వ్యాపారి నుంచి వస్తువులను తీసుకోవడం లేదా ఇతరసేవలు పొందేందుకు కేంద్ర ప్రభుత్వానికి ఈజీఎస్టీని చెల్లించాల్సి ఉంటుంది.

**స్టేట్జీఎస్టీ (SGST) అంటేఏమిటి?**

స్టేట్జీఎస్టీ (SGST) అంటే రాష్ట్ర వస్తువులు మరియు సేవా పన్ను అనిఅర్థం. రాష్ట్రంలో ఏదైనా వస్తువులు సరఫరా చేసినప్పుడు రాష్ట్ర ప్రభుత్వానికి వెళ్లే పన్నును రాష్ట్ర జీఎస్టీ అంటారు. ఒక వ్యాపారి తన సొంత రాష్ట్రంలోని మరొక వ్యాపారి నుంచి ఏదైనా వస్తువులు దిగుమతి చేసుకున్నప్పుడు ఈ లావాదేవీలపై రాష్ట్ర ప్రభుత్వానికి సీజీఎస్టీ చెల్లించాల్సి ఉంటుంది.

**ఐజీఎస్టీ (IGST) అంటేఏమిటి?**

ఐజీఎస్టీ (IGST) అంటేఇంటిగ్రేటెడ్గూడ్స్అండ్ServicesTaxIGST).సమగ్రవస్తుసేవలపన్నుఅనిఅర్థం.అంటే అంతరాష్ట్ర(రాష్ట్రాలమధ్య)సర్వీస్టాక్స్(IntegratedGoodsandవ్యాపారంలేదావాణిజ్యంలోభాగంగావస్తువులు,సేవలసర

ఫరాపైఐజీఎస్టీచట్టంకిందవిధించేపన్ను. కేంద్ర ప్రభుత్వం సెంట్రల్వా టాను కలిగి ఉంటుంది. రాష్ట్రాల వాటాను రాష్ట్ర ప్రభుత్వాలకుఇవ్వబడుతుంది.ఐజీఎస్టీసేకరించేహక్కుకేంద్రానికిమాత్రమేఉంటుంది.కేంద్ర,రాష్ట్రంరెండూమరొకదేశంనుంచి ఉత్పత్తులులేదా సేవలపైపన్నుపొందుతాయి.

ఐటీఆర్రిటర్న్..

అయితే కొత్త నిబంధనల ప్రకారం.. జీఎస్టీ వ్యవస్థలో వ్యాపారుల వ్యాపారంపై పర్యవేక్షణ ఉంటుంది. ప్రతినెలా మొత్తం అమ్మకాలు, కొనుగోళ్లు, పన్నులు తదతర వివరాలు ప్రభుత్వానికి చేరుతాయి. ఈ వివరాలన్ని ఆన్లైన్లో పొందుపరుస్తారు. ఇదిజీఎస్టీరిటర్న్వ్యవస్థ. వొపారం సరిగ్గా లేకపోవడంపై డిపాజిట్చేసిన పన్నులు క్రెడిట్ల రూపంలో వ్యాపారులకు తిరిగి చెల్లించడం జరుగుతుంది.



# జియో

A.శ్రీషాంథి III Bcom (CA)




**జియో** లేదా **రిలయన్స్ జియో** అనునది రిలయన్స్ ఇండస్ట్రీస్ యొక్క ఒక అనుబంధ పరిశ్రమ. వీరు అతి చౌకగా భారతదేశంలో మొబైల్, డాటా సేవలను ఆరంభించి ఈ రంగంలో పోటీకి తెరలేపారు. రిలయన్స్జి యోఇన్ఫోకా మ్లిమిటెడ్, Jio గా వ్యాపారం చేస్తోంది, ఇది భారతీయ టెలికమ్యూనికేషన్ కంపెనీ మరియు Jio ప్లాట్ఫారమ్లఅనుబంధసంస్థ, నవీముంబై, భారతదేశం ప్రధాన కార్యాలయం, మహారాష్ట్ర .ఇది మొత్తం 22 టెలికాం సర్కిల్లలో కవరేజీతో జాతీయ LTE నెట్వర్క్ను నిర్వహిస్తుంది. Jio భారతదేశం అంతటా 4G మరియు 4G+ సేవలను మరియు అనేక నగరాల్లో 5G సేవను అందిస్తుంది. దీని 6G సర్వీస్పనిలో ఉంది. జియో నెట్వర్భారతదేశంలోని పశ్చిమబెంగాల్లో సెల్యులార్నెట్వర్క్.

Jio భారతదేశంలోని 22 సర్కిళ్లలో 850 MHz మరియు 1,800 MHz బ్యాండ్లలోస్పెక్ట్రమ్నుకలిగిఉందిమరియుపాన్-ఇండియాలైసెన్స్పొందిన 2,300 MHz స్పెక్ట్రమ్నుకూడాకలిగిఉంది. స్పెక్ట్రమ్ 2035 వరకు చెల్లుబాటులోఉంటుంది.DoT యొక్క 2022 5G వేలంలో జియో 700 MHz, 3,500 MHz మరియు 26 GHz స్పెక్ట్రమ్బ్యాండ్లలో పాన్-ఇండియా లైసెన్స్లను కూడా పొందింది.

జియో యాప్స్మ 2016, Jio రాబోయే 4G సేవల్లో భాగంగాGoogle Playలో మల్టీ మీడియా యాప్ల బండిల్ను ప్రారంభించింది. యాప్లు అందరికీ డౌన్లోడ్చేసుకోవడానికి అందుబాటులో ఉన్నప్పటికీ, వాటిలోకొన్నింటిని ఉపయోగించడానికి వినియోగదారుకు Jio SIM కార్డ్ అవసరం అవుతుంది. గుర్తించదగినయాప్లు:JioPages – ఆండ్రాయిడ్పరికరాల కోసం ఒకవెబ్బ్రౌజర్

JioChat – తక్షణ సందేశ యాప్

JioCinema – ఆన్లైన్HD వీడియోలైబ్రరీ[94]

JioCloud – క్లౌడ్–ఆధారితబ్యాకప్సాధనం

JioHealth – ఆరోగ్యసేవలయాప్

JioNews – వార్తలకోసంఇ–రీడర్

JioMeet – వీడియో–కాన్ఫరెన్సింగ్ప్లాట్ఫారమ్

JioMoney – ఆన్లైన్చెల్లింపులు/వాలెట్యాప్

JioSaavn – ఇంగ్లీష్మరియుభారతీయభాషల్లోఆన్లైన్మరియుఆఫ్లైన్మ్యూజిక్స్ట్రీమింగ్కోసం

**JioSecurity – సెక్యూరిటీయాప్**

JioTV – టీవీఛానెల్లస్ట్రీమింగ్సర్వీస్

JioVoice – VoLTEఫోన్సిమ్యులేటర్

MyJio – Jioఖాతామరియుదానితోఅనుబంధించబడినడిజిటల్సేవలనునిర్వహించండి.

JioMart - ఆన్లైన్షాపింగ్యాప్

**జియోతో నా జీవితం**




నేను నా ఇంటర్ పూర్తి అయిన తర్వత జియో లో చేరాను.ఒకప్పుడు నేను నా తల్లదండ్రుల మీద ఆధార పడి ఉన్న. ఇలా ఇంకెన్ని రోజులూ వాళ్ళ మీద ఆధార పడి ఉంటా అనీ జియోలో జియో టెలికాలర్ అసోసియేట్ (JCA)గా చేరాను.కొత్తలో 1000నుండి 3000వరకూ వచ్చేవి.నేను జియోలో చేరి 2సంవత్సారాలు అవుతుంది.ఇప్పుడు ప్రతి నెల 8000నుండి 10000సంపాదిస్తున్నాను.ఒకప్పుడు నా తల్లిదండ్రులు మీద ఆధార పడి ఉండే నేనూ ఇప్పుడూ ఇంట్లో మా తల్లదండ్రులకు తోడుగా ఉన్న.నా కాలేజ్ ఫీజులు నాకు కావలసిన పుస్తకాలు నేను కొనుకుంటున్న.నేనూ చదువుకొనే వయసులోనే నాకంటూ కొంత డబ్బుని అయితే నేను దాచుకున్నా అది జియో వల్లనే. నేను జియో లో చేస్తూ మా కాలజే లో కొంతమందికి కూడా ఈ అవకాశాన్ని కల్పించాను. జియోలో వచ్చిన డబ్బుతో నాకంటూ కొంచం బంగారం నీ కూడా నేను కొనుకున్న.

# ఆన్లైన్ షాపింగ్: లాభాలు.. నష్టాలు

k.Durga sirishaB.com(voc)Roll no:17

ఏ వస్తువు కొనాలన్నా గంటల తరబడి షాపింగ్ మాల్స్ లో గడిపేయడం బొత్తిగా నచ్చనివారికి ఆన్లైన్ షాపింగ్ చక్కగా ఉపయోగపడుతోంది. కావాల్సిన వస్తువులను, వాటి ధరను ఇంట్లోనే కూర్చుని సెలక్ట్ చేసుకోవడం ద్వారా షాపింగ్ మాల్స్లో కాలయాపన తప్పుతోందని ఆన్లైన్ షాపింగ్ వినియోగదారులు అభిప్రా యపడుతున్నారు. ప్రస్తుతం ప్రతి ఇంట్లో కంప్యూటర్ కామన్ వస్తువుగా మారడంతో ఆన్లైన్ షాపింగ్కు సహజంగానే డిమాండ్ పెరుగుతోందనే భావన నిర్వాహకుల నుంచి సైతం వినిపిస్తోంది. అయితే, మంచి ఉన్న చోటే చెడు కూడా ఉన్నట్లు ఆన్లైన్ షాపింగ్ వల్ల లాభాలతో పాటు నష్టాలు కూడా ఉన్నాయి. అవేంటో ఇప్పుడు చూద్దాం...

## ఆన్లైన్ షాపింగ్ వల్ల లాభాలు




మనకుకావల్సినవస్తువులుఆన్లైన్షాపింగ్లోసునాయాసంగాదొరుకుతాయి.

- ఆన్లైన్షాపింగ్లోభాగంగాకావల్సినధరవేరియంట్లలోవస్తువులుఅందుబాటులోఉంటాయి.ఆన్లైన్ షాపింగ్ బోలెడంత సమయంతో డబ్బును ఆదా చేస్తుంది.ఆన్లైన్ షాపింగ్ లో వుస్తువల ఎంపికకు సంబంధించి బోలెడన్ని ఆప్షన్స్ ఉంటాయి.ఆన్లైన్ షాపింగ్ విస్తృతంగా వ్యాప్తి చెందిన నేపథ్యంలో బెస్ట్ డీల్స్ నిరంతరంఅందుబాటులోఉంటాయి.
- ఈబేవంటిప్రముఖఆన్లైన్రిటైలింగ్వెబ్సైట్లుకొనుగోలుదారులకురక్షణాత్మకఆన్లైన్సేవలనుఅందిస్తున్నాయి.
- ఆన్లైన్ షాపింగ్లో భాగంగా అరుదైన వస్తువులను సైతం సులువుగా వెతికిపట్టుకోవచ్చు.

# ఆన్లైన్ షాపింగ్ వల్ల నష్టాలు

ఆన్లైన్ షాపింగ్లో భాగంగా ఒక్కోసారి నాణ్యాతా లోపాలతో కూడిన ఉత్పత్తులు తమకు డెలివరీ అవుతున్నాయంటూ




పలువురు నెటిజనులు ఆందోళణ వ్యక్తం చేస్తున్నారు.కొన్ని సందర్భాల్లో ఆన్లైన్ స్టోర్లతో పోలిస్తే ఆఫ్లైన్ స్టోర్లలోనే వస్తువులు చవకగా లభిస్తుంటాయి. కాబట్టి ఆన్లైన్ షాపింగ్లో భాగంగా వస్తువును ఎంపిక చేసుకునే క్రమంలో సదరు వస్తువు ఖరీదు ఆఫ్లైన్ మార్కెట్లో ఎంత ఉందో తెలుసుకోవటం మంచిది.ఆన్లైన్లో కొనుగోలు చేసే ఉత్పత్తులకు సంబంధించి వారంటే విషయంలో పలువురు వినియోగదారుల్లో ఇప్పటికి సందిగ్ధత వాతావరణం నెలకుంది.

# క్రెడిట్ కార్డ్

-Ch. Sharonu keerthana 2nd Bcom (voc)

క్రెడిట్ కార్డ్ అనేది వినియోగదారులకు (కార్డ్ హోల్డర్లు) జారీ చేయబడిన చెల్లింపు కార్డు , కార్డ్ హోల్డర్ యొక్క ఆర్జిత రుణం ఆధారంగా వస్తువులు మరియు సేవల కోసం వ్యాపారికి చెల్లించడానికి కార్డ్ హోల్డర్ను ఎనేబుల్ చేయడానికి (అనగా, మొత్తాలను మరియు ఇతర అంగీకరించిన ఛార్జీలను చెల్లించమని కార్డ్ జారీ చేసేవారికి వాగ్దానం చేయడం. ) కార్డు జారీచేసేవారు (సాధారణంగా బ్యాంకు లేదా క్రెడిట్ యూనియన్ ) ఒక రివాల్వింగ్ ఖాతాను సృష్టిస్తారు మరియు కార్డుదారునికి క్రెడిట్ లైన్ను మంజూరు చేస్తారు, దాని నుండి కార్డుదారుడు వ్యాపారికి చెల్లింపు కోసం లేదా నగదు అడ్వాన్స్గా డబ్బు తీసుకోవచ్చు.. రెండు క్రెడిట్ కార్డ్ సమూహాలు ఉన్నాయి: వినియోగదారు క్రెడిట్ కార్డ్లు మరియు వ్యాపార క్రెడిట్ కార్డ్లు. చాలా కార్డులు ప్లాస్టిక్, కానీ కొన్ని మెటల్ కార్డ్లు (స్టెయిన్లెస్ స్టీల్, గోల్డ్, పల్లాడియం , టైటానియం ), మరియు కొన్ని రత్నాలు-పొదిగిన మెటల్ కార్డ్లు.




సాధారణ క్రెడిట్ కార్డ్ల ముందు భాగం యొక్క ఉదాహరణ:

- బ్యాంక్లోగోను జారీ చేస్తోంది
- EMV చిప్ ("స్మార్ట్ కార్డ్లలో" మాత్రమే)
- హోలోగ్రామ్
- కార్డ్నంబర్
- కార్డ్నెట్వర్క్లోగో
- గడువుతేదీ
- గుర్తింపుకార్డుకలిగినవారిపేరు

- కాంటాక్ట్లెస్చిప్




సాధారణ క్రెడిట్ కార్డ్ రివర్స్ సైడ్ యొక్క ఉదాహరణ:

- అయస్కాంత గీత
- సంతకం స్ట్రిప్
- కార్డ్సెక్యూరిటీ కోడ్

సాధారణ క్రెడిట్ కార్డ్ ఛార్జ్ కార్డ్ నుండి భిన్నంగా ఉంటుంది , దీనికి ప్రతి నెలా లేదా ప్రతి స్టేట్మెంట్ సైకిల్ చివరిలో బ్యాలెన్స్ పూర్తిగా తిరిగి చెల్లించవలసి ఉంటుంది. దీనికి విరుద్ధంగా, క్రెడిట్ కార్డ్లు వినియోగదారులకు రుణం యొక్క నిరంతర బ్యాలెన్స్ను నిర్మించడానికి అనుమతిస్తాయి, ఇది వడ్డీకి లోబడి ఉంటుంది . క్రెడిట్ కార్డ్ ఛార్జ్ కార్డ్కి భిన్నంగా ఉంటుంది, క్రెడిట్ కార్డ్ సాధారణంగా విక్రేతకు చెల్లించే మూడవ పక్ష సంస్థను కలిగి ఉంటుంది మరియు కొనుగోలుదారు ద్వారా తిరిగి చెల్లించబడుతుంది, అయితే ఛార్జ్ కార్డ్ కొనుగోలుదారు చెల్లింపును తర్వాత తేదీ వరకు వాయిదా వేస్తుంది.

క్రెడిట్ కార్డ్డెబిట్ కార్డ్కుభిన్నంగా ఉంటుంది , కార్డ్ యజమాని దానిని కరెన్సీలా ఉపయోగించవచ్చు. క్రెడిట్ కార్డ్లకు ప్రత్యామ్నాయాలుడెబిట్ కార్డ్లు,మొబైల్ చెల్లింపులు,డిజిటల్ వాలెట్లు,క్రిప్టోకరెన్సీలు,చేతితో చెల్లింపులు,బ్యాంక్ బదిలీలు, మరియుఇప్పుడే కొనుగోలు చేయండి, తర్వాత చెల్లించండి. జూన్ 2018 నాటికి, ప్రపంచంలో 7.753 బిలియన్ క్రెడిట్ కార్డ్లు ఉన్నాయి. 2020లో, USలో 1.09 బిలియన్ క్రెడిట్ కార్డ్లు చెలామణిలో ఉన్నాయి మరియు దేశంలో 72.5% పెద్దలు (187.3 మిలియన్లు) కనీసం ఒక క్రెడిట్ కార్డ్ని కలిగి ఉన్నారు

**ATMలలో క్రెడిట్ కార్డులు.**

కార్డ్కు విస్తరించిన క్రెడిట్ పరిమితికి వ్యతిరేకంగా డబ్బును ఉపసంహరించుకోవడానికి అనేక క్రెడిట్ కార్డ్లనుATMలో ఉపయోగించవచ్చు , అయితే చాలా మంది కార్డ్ జారీ చేసేవారు కొనుగోళ్లపై అలా చేయడానికి ముందు నగదు అడ్వాన్స్లపై వడ్డీని వసూలు చేస్తారు. నగదు అడ్వాన్స్లపై వడ్డీ సాధారణంగా ఉపసంహరణ చేసిన తేదీ

నుండి వసూలు చేయబడుతుంది మరియు కొనుగోళ్లపై వడ్డీ కాకుండా, కస్టమర్ స్టేట్ బ్యాలెన్స్ను పూర్తిగా చెల్లించే నగదు అడ్వాన్స్లపై వడ్డీ మాఫీ చేయబడదు. చాలా మంది కార్డ్ జారీచేసేవారు నగదు ఉపసంహరణల కోసం కమీషన్ను విధిస్తారు, ATM కార్డు జారీచేసే బ్యాంకుకు చెందినదే అయినప్పటికీ. వ్యాపారులు క్యాష్బ్యాక్ అందించారుక్రెడిట్ కార్డ్ లావాదేవీలపై వారు తమ బ్యాంక్ లేదా వ్యాపారి సేవా ప్రదాతకి అదనపు నగదు మొత్తంలో ఒక శాతం కమీషన్ చెల్లిస్తారు, అది ఆర్థికంగా ఉండదు. డిస్కవర్ అనేది పైన పేర్కొనదగినది. వ్యాపారి అనుమతిస్తే డిస్కవర్ కార్డ్ని కలిగి ఉన్న కస్టమర్ కాకుండా $120 క్యాష్బ్యాక్ పొందవచ్చు. ఈ మొత్తం కేవలం కార్డ్ హోల్డర్ యొక్క లావాదేవీ ఖర్చుకు జోడించబడింది మరియు నగదు నగదు అడ్వాన్స్గా పరిగణించబడుతుంది కాబట్టి అదనపు రుసుములు వసూలు చేయబడతాయి.

## అంగీకార గుర్తు

అంగీకార గుర్తు అనేది ATM లేదావ్యాపారిఏ కార్డ్ స్కీమ్లను ఆమోదించాలో సూచించే లోగో లేదా డిజైన్. సాధారణ ఉపయోగాలలో వ్యాపార స్థానాల్లో లేదా వ్యాపార ప్రకటనలలో డీకాల్స్ మరియు సంకేతాలు ఉంటాయి. మార్క్ యొక్క ఉద్దేశ్యం కార్డ్ హోల్డర్కు అతని లేదా ఆమె కార్డును ఎక్కడ ఉపయోగించవచ్చో అందించడం.కార్డు ఉత్పత్తి పేరు ( అమెరికన్ ఎక్స్ప్రెస్ సెంచూరియన్ కార్డ్,యూరోకార్డ్స్టాండింగ్ ) నుండి అంగీకార గుర్తు కార్డ్ భిన్నంగా ఉంటుంది, ఎందుకంటే ఇది ఆమోదించబడిన స్కీమ్ (కార్డుల సమూహం)ని చూపుతుంది. అయితే అంగీకార గుర్తు కార్డుపై చూపబడిన కార్డ్ స్కీమ్ గుర్తుకు అనుగుణంగా ఉంటుంది.

అంగీకార గుర్తు అయితే ఇచ్చిన కార్డ్ స్కీమ్కు చెందిన అన్ని కార్డ్లు ఆమోదించబడతాయని సంపూర్ణ హామీ కాదు. కాంట్రాక్టు లేదా నియంత్రణ పరిమితుల కారణంగా విదేశాలలో జారీ చేయబడిన కార్డులను వ్యాపారి లేదా ATM అంగీకరించలేదు.

# పుస్తకం పేరు : నా జీవన గమనం.

రచయిత: ఏపీజే అబ్దుల్ కలాం.

నా పేరు : అమూల్య. పి


అబ్దుల్ కలాం 15 అక్టోబర్ 1931న తమిళనాడులో రామేశ్వరంలో జన్మించారు. మద్రాస్ యూనివర్సిటీ ఆఫ్ టెక్నాలజీ నుంచి ఏరోనాటికల్ ఇంజనీరింగ్ చేశారు.భారతదేశానికి చెందిన విశిష్టమైన విజ్ఞాన శాస్త్రవేత్తలలో కలం ఒకరు.దేశ విదేశాలలో ఉన్న 45 విశ్వవిద్యాలయాల నుంచి ఆయన గౌరవ డాక్టరేట్లు అందుకున్నారు 1981 లో పద్మభూషణ్,1990లో పద్మ విభీషణ్,1997లో భారతరత్నం, 2007లో కింగ్ చార్లెస్ పథకం, 2008 వుడ్రో విల్సన్ఇలా..ఎన్నో.కలం గారు 2002లో భారతదేశపు అధ్యక్షులుఅయ్యారు.

భారతదేశాన్ని అభివృద్ధి చెందిన దేశంగా రూపొందించే మార్గాలను అన్వేషించడమే ఆయన ధ్యేయం. కలం గారు బాల్యం నుండి అంటే 80 సంవత్సరాల ప్రాయం వరకు ఆయన యొక్క అనుభవాలను గురించి చెప్పేది ఈ నా జీవన గమనం.ఈయన ఈ పుస్తకంలో ఒక వాక్యం ఎంతో స్ఫూర్తిదాయకంగాఉంటుంది.మనందరికీ తెలిసిన వాక్యం. కలలు కనండి వాటిని సాకారం చేసుకోండి. " కలలు అంటే మనకి నిద్రలో వచ్చి కరిగిపోయేవి కాదు, అవి మనం నిద్రపోకుండా చేయాలి"....

అబ్దుల్ కలాం గారు తన అనుభవాలన్నిటిని పంచుకోవాలని ఉద్దేశాన్ని ఈ పుస్తకం ద్వారా తెలియజేశారు.

ఈ పుస్తకంలో ఆయన అనుభవాలు ఆయన కుటుంబానికి చెందిన సంఘటనలు,నాన్నగారికి సంబంధించినది, అమ్మగారికి సంబంధించినవి,విలువలను రాశారు. కొందరు వ్యక్తులను గమనిస్తూ అంతర్గతం చేసుకున్న గుణాలను, సుగుణాలను పొందుపరిచారు.

ఆయన జీవితంలో వారు ఎదుర్కొన్న అవరోధాలు.. వాటిని ఎదుర్కొన్న తీరు.. వారి మేలైన జీవనానికి మార్గదర్శకాలు.. మార్గదర్శకులు.. విలువలను కాపాడుతూ ఆయన ఆశయాన్ని సాధించిన తీరు,.. వారి తండ్రి పడిన కష్టాలు,విధానాలు, ఇతరుల మనసులను అర్థం చేసుకున్న పద్ధతి., అక్క ప్రేమ.. వాత్సల్యాన్ని ఇంకా ఆయన మొదటి మార్గదర్శి అహ్మద్ గారి గురించి చదువుని ప్రోత్సహించిన తీరు అవరోధనా ఆవశ్యకతను ప్రతికూల పరిస్థితి ఎదురైనప్పుడు దాన్ని అధిగమించగలగడం పట్టుదలతో ఎదిరించి సాధించాలని ఆయన ఈ పుస్తకంలో రచించారు.




**MOULANA ABUL KALAM AJAD 1ST EDUCATIONAL MINISTER FOR INDIA**